بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 23.05.2025 (Telugu)**

# మక్కా విజయ యుద్ధ నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన, గౌ॥ డా॥ షేఖ్ మహ్‌మూద్ షహీద్ (అమరుని) సద్గుణాల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 23.05.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రే) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ۔ اِیَّاکَ نَعۡبُدُ وَاِیَّاکَ نَسۡتَعِیۡنُ۔ اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ۔ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ۬ۙ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَلَا الضَّآلِّیۡنَ۔

---

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

ఒక వ్యక్తి సలాం చేసినను ఒక ముస్లిం ఆ వ్యక్తిని హత్య చేసిన విషయాన్ని గత ఖుత్బాలో నేను ప్రస్తావించి ఉంటిని. దీని గురించి అన్నిసా అధ్యాయపు సూక్తిని కూడా చదివి వినిపించితిని. అనగా ఎవరైనా నీకు సలాం చేసినచో నువ్వు విశ్వాసివి కాదని అనకుము. అ ఘటన వివరాలు ఇట్లు గలవు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చేయకూడదని హెచ్చరించడమే కాకుండా ఇలా చేసిన వ్యక్తిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తపరిచినారు. అతణ్ణి తమ సమక్షం నుండి దూరం పంపి వేశారు. మరికొన్ని కథనాల ప్రకారం అతనికి వ్యతిరేకంగా దుఆ కూడా చేశారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ ఘటన వలన చాలా బాధ కలిగెను. సారాంశమేమనగా ఈ చర్యను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చాలా నీచమైన పనిగా అభివర్ణించారు. నేటి పాకిస్తాన్ నామమాత్రపు ముల్లాలు తమను తాము ధార్మిక గుత్తేదార్లుగా భావిస్తున్నారు. వీరు కూడా ఈ విషయాన్ని అర్థం చేసుకుంటే బాగుండును. అల్లాహ్ తఆలా శిక్ష నుండి తప్పించుకొనుటకు వీరు అహ్మదీయులను హింసలకు గురి చేయకుండా ఉందురు గాక!

ఇప్పుడు ఘజ్వాత్ (యుద్ధాల) ప్రస్తావనలో భాగంగా మక్కా విజయ యుద్ధ ప్రస్తావన చేయబడును. ఇది హిజ్రీ 8వ సం॥ రమజాన్ నెలలో సంభవించెను. దీనిని అద్భుత విజయంగా పేర్కొంటారు. అల్లాహ్ తఆలా దీని శుభవార్త దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇంతకుముందే అందించి ఉండెను. ఫలితంగా తండోప తండాలుగా ప్రజలు ఇస్లాంలో ప్రవేశించసాగిరి. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (ద్వితీయ ఉత్తరాధికారి) రజియల్లాహు అన్‌హు

قُلۡ رَّبِّ اَدۡخِلۡنِیۡ مُدۡخَلَ صِدۡقٍ (బనీ ఇస్రాయీల్:81)

(ఇట్లనుము "ఓ నా ప్రభువు! నన్ను నియమ బద్ధమైన పద్ధతిలో (తిరిగి మాక్కాలో) ప్రవేశింప జేయుము.) అను సూక్తి ఆధారంగా ఇట్లు ఉపదేశించిరి. ఈ సూక్తి మదీనాకు వలస చేయక ముందే బనీ ఇస్రాయీల్

అధ్యాయంలో వారి సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించెను. ఇందులో వలసతో పాటు మక్కా విజయ శుభవార్త కూడా అందించబడెను.

అల్ ఫత్‌హ్ అధ్యాయంలో మక్కా విజయ శుభవార్త ఇట్లు ప్రస్తావించబడెను.

لَقَدْ رَضِيَ اللّٰهُ عَنِ الْمُؤْمِنِيْنَ اِذْ يُبَايِعُوْنَكَ تَحْتَ الشَّجَرَةِ فَعَلِمَ
مَا فِيْ قُلُوْبِهِمْ فَاَنْزَلَ السَّكِيْنَةَ عَلَيْهِمْ وَاَثَابَهُمْ فَتْحًا قَرِيْبًا ﴿۱۹﴾

(అల్ పత్‌హ్:19) అనగా విశ్వాసులు వృక్షము క్రింద నీతో భక్తి ప్రమాణము చేయునప్పుడు అల్లాహ్ వారితో సంతోషపడెను. అతడు వారి హృదయములో వున్న దానిని (విశ్వాసమును) బాగుగా తెలిసి కొనెను. కనుక దాని ఫలితముగా అతడు వారి హృదయములలో సంతృప్తిని అవతరింప జేసెను. వారికి సమీపములోనే కలుగు విజయమును ప్రసాదించెను.

వాస్తవమేమనగా ఏ రోజు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి ప్రస్థానం చేశారో అదే రోజు వారి సల్లల్లాహు అలైహి వసల్లంకు మక్కా విజయం గురించి శుభవార్త అందించబడెను. కావున వలస చేస్తున్నప్పుడే ఈ సూక్తి కూడా అవతరించెనని ప్రస్తావన లభిస్తుంది. ఆ సూక్తి ఇట్లు గలదు. اِنَّ الَّذِيْ فَرَضَ عَلَيْكَ الْقُرْاٰنَ لَرَآدُّكَ اِلٰى مَعَادٍ (అల్ ఖసస్:81) అనగా నీకు ఈ ఖుర్‌ఆన్ కర్తవ్యముగా చేసిన ఆ అల్లాహ్ ప్రమాణము చేసి ఇట్లను చున్నాడు. “అతడు నిన్ను మానవులు తిరిగి తిరిగి వచ్చు స్థానము వైపునకు తిరిగి తెచ్చెను”. ఇమామ్ ఫఖ్రుద్దీన్ రాజీ ఇట్లనిరి. ఇచట తిరిగి వచ్చే ప్రాంతం అనగా మక్కా నగరమే.

అల్ బఖరహ్ అధ్యాయపులో ఒక సూక్తి ఇట్లు గలదు. وَمِنْ حَيْثُ خَرَجْتَ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ الْحَرَامِ దీని అర్థమిట్లు గలదు. అనగా ఓ ముస్లింలారా! మీరు ఖానా కాబాను జయించి దానిని ఇస్లాంకు కేంద్రం చేయుట అనే ఏకైక లక్ష్యాన్ని పెట్టుకోవలెను. ఎందుకనగా మక్కాలో ఇస్లాం వ్యాపించనంత వరకు, మక్కాను ముస్లింలు వశపరచుకోనంత వరకు మిగతా అరబ్బులు ఇస్లాంను స్వీకరించలేరు. ఇదే కార్యక్రమం ముస్లింలకు విధించబడెను.

అనంతరం హుజూరె అన్వర్ ఒక అమరుని గురించి వివరంగా ప్రస్తావిస్తు ఇట్లనిరి. ఇప్పుడు నేను ఒక అమరుని గురించి ప్రాస్తవింతును. ఈ ప్రస్తావన గౌ॥ డాక్టర్ షేఖ్ మహ్మూద్ గారు ఆఫ్ సర్‌గోధా వల్దు గౌ॥ షేఖ్ ముబష్షిర్ అహ్మద్ గారు ఆఫ్ ఢిల్లీ గారిది. వీరిని అహ్మదీయుల ఒక శత్రువు మే 16వ తేదీన కాల్చి షహీద్ చేసెను. **ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.**

సంఘటన జరిగిన రోజున డాక్టర్ గారు జుమా నమాజ్ చదివిన తర్వాత తమ కుటుంబ సభ్యులతో కలిసి వారు వైద్యం చేస్తున్న ఫాతిమా ఆసుపత్రికి చేరుకొనిరి. అక్కడే దారిలో నిలబడి ఉన్న ఒక వ్యక్తి షాపింగ్ బ్యాగ్ నుండి పిస్తోల్ తీసి వెనుక నుండి వారిపై కాల్పులు జరిపెను. వెంటనే వారిని సివిల్ అసుపత్రికి తరలించారు. కానీ గాయాలను తట్టుకోలేక డాక్టర్ గారు అమరులైరి. కాల్పులు జరిపిన తర్వాత దాడి చేసిన వ్యక్తి తన ఆయుధాన్ని గాల్లో ఎగిరేస్తూ తన సహచరునితో కలిసి అక్కడి

నుండి పారిపోయెను. అమరులైనప్పుడు మృతుని వయసు 59 సం॥లు ఉండెను.

అమరుని కుటుంబంలో అహ్మదియ్యత్ వారి ముత్తాత (పడ్‌దాద) గౌ॥ బాబూ ఇజాజ్ హుసేన్ గారి సోదరుడు హ॥జ్రత్ సర్‌ఫరాజ్ హుసేన్ ఆఫ్ ఢిల్లీ ద్వారా ప్రవేశించెను. వీరు హ॥జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం బైఅత్ చేసిరి. తర్వాత ఈ అమరుని ముత్తాత గౌ॥ బాబూ ఇజాజ్ హుసేన్ గారు తమ సోదరుని ద్వారా బైఅత్ చేసిరి. ఈ అమరుడు ఎఫ్.ఎస్.సి. కళాశాల లాహెూర్ నుండి ఎఫ్.ఎస్.సి. చదివినారు. అనంతరం రావల్పిండి మెడికల్ కళాశాల నుండి 1990వ సం॥లో ఎమ్.బి.బి.ఎస్.లో ఉత్తీర్ణులైరి. దాని తర్వాత పంజాబ్ సర్విస్ కమీషన్ పరీక్షలో ఉత్తీర్ణులైరి. నాలుగు సం॥ల వరకు సర్వీసెస్ అసుపత్రి, జిన్నాహ్ ఆసుపత్రిలో ఉద్యోగం చేశారు. 1998 సం॥లో రాయల్ కాలెజ్ ఆఫ్ ఫిజీషన్స్ యు.కె. మెంబర్‌షిప్, 2021వ సం॥లో ఫెలోషిప్ సత్కారం పొందిరి.

ఈ అమరుడు 2001వ సం॥లో సర్‌గోధాకు నివాసం మార్చుకొనిరి. సర్‌గోధాలో వీరు ప్రపథమ కాళేయ, కడుపు నిపుణులుగా కీర్తి పొందిరి. 2001వ సం॥లో సర్‌గోధాకు నివాసం మార్చుకున్న తర్వాత క్రమం తప్పకుండా ఫజ్లె ఉమర్ ఆసుపత్రిలో కూడ విజిటింగ్ వైద్యునిగా సేవలందిస్తుండిరి. వారి హస్తములో అల్లాహ్ తఆలా స్వస్థత ప్రసాదించెను. ప్రాపంచిక విద్యతో పాటు ధార్మిక విద్య కూడా చాలా ఉండెను. పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషణ, తజ్కిరహ్, రూహానీ ఖజాయిన్ (హ॥జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం రచనల సంపుటిలు), జమాఅత్ ఇతర పుస్తకాలు, వ్యత్యాసం గల అంశాల గురించి పుస్తకాలను బాగా పఠించేవారు. సర్‌గోధా జిల్లా నాయిబ్ అమీర్‌గా సేవలందించు అనుగ్రహం కూడా ఈ అమరునికి లభించెను. మెడికల్ అసోసియేషన్ స్థాపించబడిన తర్వాత దాని సభ్యులుగా ఉండిరి. 2024వ సం॥ నుండి ఈ అసోసియేషన్‌కు ఉపాధ్యక్షులుగా కూడా ఉండిరి. ఇలాగే సర్‌గోధా చాప్టర్ అధ్యక్షునిగా కూడా ఉండిరి. గత మూడు సంవత్సరాల నుండి వీరు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండిరి. కానీ ఎల్లప్పుడు తన వ్యాధి కంటే ఇతరుల వ్యాధులకు ప్రాధాన్యత ఇచ్చారు. అనుక్షణం సేవకు సిద్ధంగా ఉండేవారు. రోగుల పట్ల సానుభూతి, ప్రేమ, నిరుపేదలకు ఉచితంగా చికిత్స చేయుట వీరి విశిష్టతలు. పేద రోగులకు ఉచితంగా చికిత్స చేయడంతో పాటు తిరుగు ప్రయాణానికి కిరాయ కూడా ఇచ్చేవారు. వారి కొన్ని టెస్టులు ఉచితంగా చేయించి, వారికి డబ్బులు కూడా ఇచ్చేవారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న అమ్మాయిల వివాహాలు కూడా చేయించేవారు.

ఈ అమరుని తల్లి గౌ॥ అమతుల్ హయ్ గారిట్లు తెలిపారు. మృతులు తల్లిదండ్రులను అమితంగా గౌరవించేవారు. బాల్యం నుండే అనేక ప్రత్యేకతలు కలిగి ఉండెను. తమ పనిలో నిమగ్నమై ఉండేవారు. ఖిలాఫత్ పట్ల గొప్ప అభిమానిగా ఉండిరి, ఆర్థిక లెక్కలు, లావా దేవీలలో నిజాయితిగా వ్యవహరించేవారు, కుటుంబంలోని బంధువులందరిని జోడించి ఉంచేవారు. వారి సతీమణి అమతున్నూర్ గారిట్లు తెలిపిరి. జమాఅత్ వ్యవస్థతో తమ పిల్లలను జోడించి ఉంచేవారు, ఖుత్బాలను క్రమం తప్పకుండా వినేవారు, ముఖ్యాంశాలను డైరీలో వ్రాసుకునేవారు. చందాల చెల్లింపులో నిరుపమాణంగా ఉండిరి. అమరులైనప్పుడు

వారి వసియ్యత్ చెందా 2025వ సం॥ వరకు చెల్లించి యుండిరి. ఇలా బకాయా లేకుండెను. వారి కుమార్తె సాయిమ ఇట్లు తెలిపిరి. చాలా మృదుస్వభావికులైన తండ్రిగా ఉండిరి, నా వివాహ సందర్భంన నాకొక ఉదపేశం చేసిరి. బిడ్డా! తమ అత్తగారింటికి వెళ్ళిన తర్వాత జమాఅత్ వ్యవస్థతో సంప్రదింపులు కలిగి ఉండుము. ఏదేని సందర్భంన జమాఅత్ సేవలకు అవకాశం లభించినచో సత్కారంగా భావిస్తు ఎన్నడు నిరాకరించకుము.

ఒక కోడలు ఇట్లు తెలిపిరి. అల్లాహ్‌ను నమ్ముకొని జీవించాలని గట్టిగా చెప్పేవారు. ఎప్పుడైనా ఏదేని విషయంలో మార్గదర్శకం కోరినచో దుఆతో విషయాన్ని ప్రారంభించి దుఆతోనే ముగించేవారు. ఈ అమరుని సోదరి ఇట్లు తెలిపిరి. జమాఅత్ వ్యతిరేక పరిస్థితుల వలన చాలా ఆంధోళన చెందేవారు. రాత్రి పూట నిద్రలేచి అదనపు నమాజులు చదువుట, తహజ్జుద్ సలుపుట వారి దైనందిన చర్యలో భాగమై పోయెను.

సర్‌గోధా జిల్లా అమీర్ గారిట్లు వ్రాశారు. ప్రజలకు ప్రయోజకులుగా ఉండడంతో పాటు నిరాడంబరత లక్షణం చాలా గొప్పగా ఉండెను. జమాఅత్ పదవిదారులను చాలా గౌరవించేవారు. అక్కడి మురబ్బి సిల్సిలహ్ ఇట్లు తెలిపిరి. మాకు చాలా ప్రియమైన వ్యక్తిగా, మానవజాతి సేవకులుగా, ప్రేమానురాగాల విగ్రహంగా, లక్షలాది మందికి మసీహ్‌గా, పూర్తిగా దేవదూతలా ఉన్న మానవులు వీరు. మమ్ములను విడిచి పోయిరి. ఎంతో సాదా జీవితం గడిపేవారు, జీవిత ప్రతి రంగంలో ఆదర్శవంతునిగా ఉండిరి.

వ్యతిరేకులు వారికి విరుద్ధంగా మొత్తం జిల్లాలో కరపత్రాలు పంచి పెట్టిరి. అహ్మదీయుల విరోధులు సిద్ధం చేసిన టార్గెట్ పట్టికలో ఈ డాక్టర్ గారి పేరు మొదటి స్థానంలో ఉండెను. అక్రమ్ తూఫానీ అనే ఒక మౌల్వీ వీరిని హత్య చేయాలని పత్వా జారీ చేసెను. ఇంత వరకే ఆగక ఈ ఫత్వా పంచి పెట్టబడెను. అయినను ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అల్లాహ్ తఆలా త్వరగా వీరిని శిక్షించుగాక! దేశాన్ని రక్షించుటకు వీరితో మోక్షం పొందుట అనివార్యమైపోయెను. మతం పేరున ఉగ్రవాదానికి పాల్పడుతున్న ఈ నామమాత్రపు ప్రజలు దేశాన్ని నాశనం చేయుటకు సంకల్పించారు. మేము అల్లాహ్ తఆలాకే ఫిర్యాదు చేస్తున్నాం. కావున అల్లాహ్ హక్కును పూర్తిగా చెల్లించుటకు మనం దృష్టి సారించవలెను. అల్లాహ్ ఈ అమరుని స్థాయి అంతస్తులను పెంచుగాక! వారి బంధుమిత్రులకు సహనం, ధైర్యం ప్రసాదించుగాక. వీరి తల్లి పెద్ద వయస్కురాలు. అల్లాహ్ తఆలా బామె దుఃఖాన్ని తగ్గించుగాక! వారి భార్యా పిల్లలందరిని అల్లాహ్ తఆలా స్వయంగా రక్షించుగాక! ఆమీన్

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔